# విధుర హృదయము

శ్రీ ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

అది ఏకాంత సమాలోచన. ఐహిక తాత్కాలిక భాగ్య భోగ్యాలకు తనువును అమ్ముకోవటమా! ఆముష్మిక శాశ్వత స్వర్గ సౌఖ్యాలకు శరీరాన్ని త్యాగం చెయ్యటమా. ఈ రెంటి సంఘర్షణే వరూధిని మనస్సు.

అంగసౌష్ఠవము, శరీరోద్రేకము, కామ పిపాస, జవ్వనత్వానికి సహాధ్యాయులు, శరీరంలోకి వృద్ధాప్యము చొచ్చుకొచ్చిన నాడు యివేవి తనవెంట వుండవని వరూధినికే తెలుసు. అందుకని పొంగిపొరలుతున్న, పటిష్ఠమైన యీ ప్రాయాన్ని శుష్క సిద్ధాంతాలతో వృధాగా గడిపెయ్యాలిసిందేనా? ఇదే వరూధిని ఆలోచన.

"మీరే నా సర్వస్వము అని నమ్మ
మీ చరణదాసే వరూధిన్ని విశ్వ
గోయారు. ఆడదాని హృదయము
అర్ధాంగిని అహర్నిశలు,
అనవసరమైన అపనిందలు
మాటలు అని, నిష్క
గో నిప్పులుపోశారు.
నా హృదయము
యింది!
ంగి కృశించి
ు, జాలి, మీ

రాతి హృదయంలోకి చొచ్చుకోలేక పోయినాయి" ఇదే వరూధిని ఆవేదన.

"ఈ నాడు నాకు హితోపదేశాలు చెయ్యటానికివచ్చారు. నేను ద్రోహిని కాను. పాపినికాను. ఒక అమాయకపు అంగనను. నమ్మించి ద్రోహంచేశారు. ఇక నన్ను యెవ్వరూ మోసంచెయ్యలేరు. నా జీవిత సౌఖ్యాల్ని సిద్ధాంతాలకు, సంఘానికి బలిచెయ్యను. నేను స్వేచ్ఛాజీవిని. నన్ను అదుపు ఆజ్ఞలలో పెట్టే వ్యక్తి నన్ను వదలి వెళ్లిపోయాడు. ఈ యింట్లో వున్నంత వరకు నాకు యీబాధ తప్పదు. నాకు యీ హింస తప్పదు. రమేశ్ బావకు యీనాటికైనా నేనంటే యెంతో ప్రేమ. డబ్బులేదనేగా–బిచ్చము యెత్తుకుంటాము; నౌకరీ చేసి పొట్ట గడపుకుంటాము. అంతే కాని నా జీవితాన్ని వృధాగా యీ నాలుగు గోడలమధ్య గడిపివెయ్యను. అదుగో రమేశ్ పిలుస్తున్నాడు. నన్నే... వస్తున్నా రమేశ్ నన్ను క్షమించు... మొదటే యీ నిర్ణయము చేసుకోవాలసింది.

కాని నీ నియమము సాగేదెట్లా! నేను రెండవపెళ్లి అమ్మాయినే చేసుకుంటాననే నీవాదము నెగ్గింది. ఇదిగో వస్తున్నా,.... రమేశ్..."

వరూధిని కళ్లు తెరిచింది. చుట్టూ యమదూతల్లాగ వున్నారు బంధువులు.

....ఇదిగో నేను చెప్పలా ఏదయ్యామో ఏభూతమో పట్టుకుని యిట్లా ఏడిపిస్తోంది నా తల్లిని. ఈ కర్మం వచ్చినప్పటినుంచి, యిదొకటి పట్టుకుందమ్మ అన్నది వరూధిని తల్లి ఏడుస్తూ.

'ఏభూత వైద్యునికైనా చూపించండి. ముదిరిపోతే కష్టం...' అన్నాడు ఆబంధువుల్లో వకాయన.

—o—

పాత్రుడుగారి

బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టరు పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్స్,

19, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు-4. Phone 85254.

కుంభకోణము బ్రాంచి :

1. సారంగపాణి కోవిల, తూర్పువీధి.

అన్ని మందుల షాపులలోను దొరకును.

కుష్ఠు ★ బొల్లి వగైరా మేహమచ్చలు, సెగ, సవ వ్యాధులకు గ్యారంటీ చికిత్స

క్యాటలాగు ఉచితము.

భాస్కర తైలము:- సర్వనొప్పులకు, కర్ణరోగములకు, దెబ్బలకు, తెగవ్రులకు, కాట్లకు, కలరా, ఋతుశూలలువగైరా అన్ని స్త్రీవ్యాధులకు గ్యారంటీ

వెల రు 2-0-0 లు. పూర్తి వివరములకు :

జి. వి. రెడ్డి అండ్ కో (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము", గోపాలపురం